తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
12 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# సామాజిక న్యాయం కోసం పని చేద్దాం

- జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్
- విజయవంతమైన మీడియా- పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



మిగతా 11లో..



# జిల్లా ఆర్టీవో బోర్డు మెంబర్‌గా రాజేష్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 11, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ఆర్టీవో బోర్డు సభ్యుడిగా నారాయణపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోషల్ రాజేష్ నియామకమయ్యారు. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో మేఘా గాంధీ పోషల్ రాజేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోషల్ రాజేష్ మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, కుంభం.శివకుమార్ రెడ్డిల సహకారంతో జిల్లా ఆర్‌టిఓ బోర్డు సభ్యులుగా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు, రవాణా శాఖలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేం దుకు అవసరమైన సూచనలు సలహాలు అందిస్తూ తన వంతు కృషి చేస్తానని పోషల్ రాజేష్ తెలిపారు.

# కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు






**మఖ్తల్, జనవరి 11, (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో డ్రైగన్ షోటొ ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్‌లో భాగంగా చిట్యాల, ముసలాయిపల్లి, అనుగొండ, మక్తల్ నుండి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చిట్యాల గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని వారు తెలియజేశారు. కరాటే ఒలంపిక్‌లో ఉండడం కరాటే సర్టిఫికెట్స్ 2% కోటాలో ఉండడం మీ భవిష్యత్తుకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. కరాటే విద్యార్థిని విద్యార్థులు నేటి బాలలే రేపటి తరాలకు పునా దులు అన్నారు. కరాటే విద్యార్థులు కరాటేలో రాణిస్తే ఆర్మీలో దేశ రక్షణ కొరకై అదేవిధంగా పోలీస్ శాఖలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరము కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్నటువంటి మాస్టర్ చాంద్ పాషాను అభినందించారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ అబ్దుల్ హుస్సేన్, కో ఆప్షన్ నెంబర్ రహమత్ పాషా, కరాటే చీఫ్ ఎగ్జామినర్, చింతకాయల దత్తు, కే. దత్తు, పుల్లరి వెంకటేశ్, కరాటే టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి. సలీంలు, కరాటే మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త పథకాల అమలుకు లబ్ధిదారుల జాబితా

# పారదర్శకంగా పూర్తి చేయాలి




**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త పథకాలకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరిని ఎంపిక చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఈనెల 10న హైదరాబాద్‌లోని సచివాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమైన విషయం విదితమే. అయితే శుక్రవారం నాటి సీఎం సమావేశపు ఎజెండాతో శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ కలెక్టర్ బెన్ శాలం జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీ ఓలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని, మీ పనితీరు ప్రభుత్వ పనితీరుకు కొలమానమని అన్నారు. ఈ నెల 26 (గణతంత్ర దినోత్సవం) న ప్రభుత్వం పేదల కోసం కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఒక్కో మండలానికి నలుగురు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో రెవిన్యూ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఈనెల 16 నుంచి 20 వ తేదీ వరకు ఆయా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నాలుగు పథకాల అమలుకు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారు చేయాలని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు

మిగతా 11లో..

# వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

- వర్గీకరణ అమలుకు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎంతటి ఉద్యమానికైన సిద్ధం
- మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్




**కల్వకుర్తి, జనవరి 11, (జనంసాక్షి):** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్, గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి పాలది రామేశ్వరయ్యలు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని మాదిగ ఉద్యోగులు మేధావులు హైద్రాబాద్‌లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ అమలుకు జరుగుతున్న మేధావుల సదస్సుకు భారీగా తరలి వెళ్ళారు.మాదిగ ఉద్యోగులకు ఎమ్మార్పీఎస్ రాష్ట ప్రధాన కార్య దర్శి మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామి మాదిగ, సీనియర్ పాత్రికేయులు దుబ్బ నాగేష్ సంఘీభావంగా ప్రకటించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పించి మేధావుల సదస్సుకు బయలుదేరారు. మాన్యులు మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం వల్లే సుప్రీం కోర్టులో వర్గీకరణ తీర్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. మాలలు వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టు తీర్పును అపహాస్యం చేస్తూన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆపహస్యం చేయడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎంతటి ఉద్యామానికైన సిద్ధమని అన్నారు. రాష్ట ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు నారాయణ, రామస్వామి, యాదగిరి, కొప్పు వెంకటయ్య, జగన్, పర్మారాములు, జంగయ్య, కృష్ణయ్య, అంజి, పాల్గొన్నారు.

## సంగినేనిపల్లి గ్రామ కొండగట్టులో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు



**వీపనగండ్ల, జనవరి 11, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినే నిపల్లి గ్రామ సమీపంలో ప్రకృతి సిద్ధంగా వెలిసిన కొండగట్టులో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు జనవరిలో 13,14,న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు నరసింహారెడ్డి, రాంరెడ్డి, చిన్నారెడ్డి, ధనుంజయుడు, కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి సందర్భంగా ఈ ఉత్సవాలు జరగటం విశేషం. పుట్ట మీద కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించడంతో నిర్వాహకులు ఆలయాన్ని అభివృద్ధి చేశారు.మకర సంక్రాంతి రోజు మండల ప్రజలే కాక పానగల్, పెంట్లవెల్లి, చిన్నంబావి, శ్రీరంగాపురం మండలాల ప్రజలతో పాటు వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల చెందిన భక్తులతో పాటు రాయలసీమ ప్రాంతంలో ఉన్న భక్తులు ఉత్సవాలలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితీగా జరుగుతుంది అని తెలిపారు. గ్రామం నుంచి ఆలయానికి చేరుకోవటానికి గతంలో సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ప్రజా ప్రతినిధుల చొరవతో నాలుగు కోట్ల రూపాయలతో సంగినేనిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి వల్లభపురం రోడ్డు వరకు ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేశారు. దీనితో ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాహనాలపై ఆలయానికి చేరుకోవచ్చు అని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేశామని అన్నారు. సంగినేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగు ముదిరాజ్‌లు సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

## తిమ్మాయపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వాహణ



**నంగునూరు, జనవరి 11, (జనంసాక్షి):** నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొనిగ్రామపంచాయతీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువతులు పాల్గొని రకరకాల డిజైన్లలో ముగ్గులు వేయడం జరిగింది. ఇందులో మొదటి బహుమతిగా మోతుకు అన్విక శ్రీ, రెండవ బహుమతిగా పెల్లి ప్రవళిక మూడవ బహుమతిగా రంగధాం వైష్ణవిని సెలక్ట్ చేసి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ ఎలా లతా కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ ఉద్దీన్ సిసి బాలకిషన్ గౌడ్, సీఏ పరశురాములు గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామ యువతులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో రంగస్వామి గౌడ్‌కు ఘన సన్మానం

**పెబ్బేరు, జనవరి 11, (జనంసాక్షి):** పెబ్బేరు పట్టణానికి చెందిన సూరగౌని రంగస్వామి గౌడ్‌కు ఇటీవల బిజెపి వనపర్తి జిల్లా కౌన్సిల్ నెంబర్‌గా బాధ్యతలు చేపట్టారు. దీంతో పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా అందరూ ఐక్యమత్యాన్ని చాటాలని కోరారు. గీతా కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. రాజకీయాలలో పదవులు వచ్చిన ఒకరినొకరు గౌరవించుకోవాలని అన్నారు. మండల గౌడ సంఘం అధ్యక్షులు ఎమ్. శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షత వహించగా నాయకులు పబ్బ శేఖర్ గౌడ్, జి. నర్సింహా గౌడ్, శివశంకర్ గౌడ్, బస్వరాజు గౌడ్, వెంకటయ్య గౌడ్, రమేష్ గౌడ్, కంబాభ్యృభ వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, రాజు గౌడ్, కర్ణాకర్ గౌడ్, వెంకటన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలి



**మఖ్తల్, జనవరి 11, (జనంసాక్షి):** మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ బీసీ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడికక్కడ నీరు నిలిచి కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు బీసీ కాలనీలో సీసీ రోడ్లు కానీ డ్రైనేజీ వ్యవస్థ కాని లేదంటే అది అధికారుల, ప్రజా ప్రతినిధుల, పని తీరుకు నిదర్శనమని తెలిపారు. మురుగు కాలువలు లేకపోవడంతో రహదారిపై నీరు నిలిచిపోవడం వల్ల దోమలతో ప్రజలు నానా రోగాల పాలవుతున్నారని తెలిపారు. గతంలో కాలనీవాసులకు మలేరియా, టైఫా యిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు కూడా సోకాయని పేర్కొన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలోనే పరిస్థితి ఇలా ఉందంటే చిన్నచిన్న గ్రామాలు, పల్లెల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఐదేళ్లకోసారి ప్రజాప్రతినిధులు మారిన బీసీ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టకుండా వదిలేశారంటే వారి పరిపాలన నిర్లక్ష్యానికి నిదర్శనమని అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రత్యేక అధికారుల పాలనలోనైనా సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించి కాలనీవాసుల కష్టాలు తీర్చాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## వీపనగండ్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఆవుల నారాయణ



**వీపనగండ్ల, జనవరి 11, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల బీజేపీ అధ్యక్షుడిగా వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఆవుల నారాయణను రాష్ట్ర కమిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్‌రావు ఎంపిక చేశారు. నన్ను మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడానికి సహకరించిన శ్రేయోభిలాషులకు, పార్టీ కార్యకర్తలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆవుల నారాయణ మాట్లాడుతూ. బిజెపి పార్టీ నాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించి తనకు మరింత బాధ్యత పెంచిందని అన్నారు. బిజెపి పార్టీ పెద్దలు, కార్యకర్తల సహాకారంతో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపైన పార్టీ కార్యకర్తలను కలుపుకొని పనిచస్తానని అన్నారు.

## జన వికాస సంస్థ సేవలు అభినందనీయం

- కిష్టాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**సిద్దిపేట బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో జన వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ కంటి హాస్పిటల్ బెజ్జంకి వారికే డాక్టర్ మధుమిత 105 మందికి ఇష్ట కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం జరిగింది. మాజీ సర్పంచ్ కవితా, నరసింహులు పంచాయతీ సెక్రెటరీ విటల్ సిఏ మల్లేశం హాస్పిటల్స్ సిబ్బంది ఆశా కార్యకర్తలు బాలవికాస మహిళా కోఆర్డినేటర్లు అన్న మేరీ, సుజాత, లక్ష్మి, సరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కురుమూర్తి రాయుడి గిరి ప్రదర్శన

- ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 11,(జనంసాక్షి):** విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు, తెలంగాణ ప్రాంత ధర్మచారి శివానంద స్వామి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం కురుమూర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి గిరి ప్రదర్శన కార్యక్రమంకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్యన ఎంతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు మేఘా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి మెట్ల దారిన ఆలయానికి చేరుకొని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

## అల్ఫోర్స్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు




**హుస్నాబాద్, జనవరి 11, (జనంసాక్షి):** హుస్నాబాద్ స్థానిక అల్ఫోర్స్ హైస్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో భాగంగా పాఠశాలల ఆవరణంలో బాలికలు వేసిన వివిధ రంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు చైర్పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు స్వర్ణలత, రత్నమాల, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో శనివారం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఈ జయంతి వేడుకలకు ఆర్డిఓ రామచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి, పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ వడ్డెర ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డెర ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, ఎస్. సి. అధికారి ఉమాపతి,వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రమంజలి దత్తు, మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట రాములు, సహాయ కార్యదర్శి గంగప్ప, కోశాధికారి కృష్ణ, ఆ సంఘం నాయకులు వెంకట్ రాములు, బాలరాజ్, బసప్ప, బైరంకొండ రాములు, ఆశప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజినేపల్లి, జనవరి 11, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన గుంపాల దశరథ అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటే మహేశ్వర్ రెడ్డి శనివారంనాడు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ పరశురాములు, మంగి బాలయ్య,మంగి పెద్ద నరసింహ, మంగి కృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు, గుంపాల కృష్ణయ్య, ములగర పరశురాములు, బొడ్డు అర్జున్ తదితరులు ఉన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి పట్ల హర్షం

**పెబ్బేరు, జనవరి 11, (జనంసాక్షి):** తెల్ల దొరల అక్రమ పన్ను వసుల్లపై తిరుగుబాటు చేశారు. తెలుగు ప్రజలు గర్వించదగిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని పెబ్బేర్ పురపాలక పరిధిలో సుభాష్ కూడలి వద్ద నిర్వహించారు. వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు వడ్డె ఈశ్వర్ మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల పరివాహక ప్రాంతానికి చెందిన రేనాటి ఉద్యమ వీరుడు, స్వాతంత్ర సమర యోధుడు. ఆరోజుల్లో బ్రిటిష్ వారు పంటలు పండకపోయినా పన్నులు కట్టాలని, బ్రిటీష్ అరాచకాలతో కాదు కదా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. సైరా నరసింహ్మా రెడ్డి సైన్యాధికారిగా ప్రకటించబడడం, వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిపై మెరుపు దాడులు చేశాడని దాడులు చేసిన అనంతరం నల్లమల్ల అడవిలోకి వెళ్లి కోతదాడులకి వ్యూహరచన చేశారని చెప్పారు. దీంతో తెల్లదొరలు ఇతర ప్రాంతాల్లోని బలగాలను రప్పించి అణచివేతని తీవ్రతరం



చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం వడ్డెరుల చిరకాల ఆకాంక్ష ఐన యస్‌టి సాధన డిమాండ్, సంచార జాతుల మైన మేము రాళ్లు కొట్టె జీవనం కాబట్టి 50 ఏళ్ళు దాటిన వారికి పింఛన్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పిల్లల చదువులకు ఎటువంటి ప్రవేశ పరీక్షలు లేకుండా గురుకులాల్లో సీట్లు కేటాయించాలని నామినేటెడ్ పదవులలో ప్రా ధాన్యత ఇవ్వాలని కోరారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు వడ్డెర జాతి తర పున రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, జిల్లా యువత అధ్యక్షులు అంజి, టౌన్ నేను అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, వడ్డెర సంఘం నాయకులు యాదగిరి, రామకృష్ణ, రాజు, ఎల్లస్వామి లక్ష్మీనారాయణ, పి బాలకృష్ణ, విజయ్, నాగన్న, తిరుపతయ్య, జనార్ధన్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** మహనీయులు వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్ర ప్రాధాన్యతను తెలియజేశారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన



నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. వడ్డెరల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తిరుపతయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

**కల్వకుర్తి, జనవరి 11, (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం దిలావర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన బావాజీ వెంకటయ్య, బావాజీ భీమయ్యా మహేశ్వరం వెళ్లి వస్తుండగా మార్గ మధ్యలో బులెరో వాహనం ఢీకొని ప్రమాదవశాత్తూ దుర్మరణం పాలయ్యారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి మృతి దేహాలను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పరామర్శించి వారి అంత్యక్రియల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఇరు కుటుంబాలను పార్టీ తరుపున ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాశ రావ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ బాలయ్య, మాజీ ఎంపీపీ గోవర్ధన్, బావండ్ల మధు, మనోహర్ రెడ్డి, బన్నీ శ్రీధర్, భగత్ సింగ్, నూనె శ్రీను, పాల్గొన్నారు.





## మున్సిపల్ ఛైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**పెబ్బేరు, జనవరి 11, (జనంసాక్షి):** పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ కుటుంబాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ మామగారు ఎద్దులరాములు, అనారోగ్యంతో మరణించారు.ఇట్టి విషయం తెలుసుకుని స్వగృహానికి వెళ్ళి పార్థీవ దేహాన్నికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం, మాట్లాడుతూ, పెబ్బేర్‌లో ఎద్దుల రాములు గుంపు మేస్త్రిగా ఎంతో మందికి ఉపాధి కల్పించారని, స్వశక్తితో కష్టపడి ఎదిగారని తనకు మంచి ఆప్తుడని గుర్తు చేశారు. ఉన్నతమైన ఆలోచనలతో తన కుటుంబం రాజకీయాలలోకి రావాలన్న ఆలోచన నెరవేరింది అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి కౌన్సిలర్, ఎల్లారెడ్డి, గోపిబాబు, పార్వతి మహేందర్ గౌడ్ జ్యోతి సాయిరెడ్డి, సంతోష్, వడ్డే రమేష్ ఉన్నారు.

**పలువురు పరామర్శ**

మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని రాజకీయాలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు మేధావులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పట్టణ వాసులు పరామర్శించారు.

# చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

- ఆపరేషన్ స్మైల్ కింద 37 మంది పిల్లల పట్టివేత
- ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. శనివారం ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో భాగంగా గత వారం నుండి నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 37 మంది బాలా కార్మికులను, 17 బాలురు, 20 బాలికలను ఆపరేషన్ స్మైల్ టీం పట్టుకోవడం జరిగిందని వారిని షెల్టర్ హోమ్‌కి తరలించడం జరిగిందనీ తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థులను స్కూల్లోకి పంపించడం జరుగుతుందని అన్నారు. పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఎవరైనా 18 సంవత్సరాలులోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని దానిని అనుభవించటం ప్రతి పౌరుని హక్కు అని కొంత మంది క్షినికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటుతో చిన్న చిన్న విషయాలకి తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది వారిని ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడు కుంటున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను వెతికి దర్పన్ అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదువుకునెల చూస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా చిన్న పిల్లల్ని పనులకు పంపించిన, వెట్టిచాకిరి చేయించిన వారి సమాచారాన్ని ప్రజలు 1098కి గాని లేదా 112, డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నేడు మండలానికి ఉప ముఖ్యమంత్రి రాక



**బిజినేపల్లి, జనవరి 11, (జనంసాక్షి):** మండలంలోని పాలెం, షైన్‌పల్లి గ్రామాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు రాను న్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలెం గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేయనున్నట్లు అదే విధంగా షైన్‌పల్లి గ్రామంలో మార్కండేయ పంప్ హౌస్ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆయన కోరారు.

## కురుమూర్తి గిరి ప్రదక్షణకు తరలిన భక్తులు



**నారాయణపేట జిల్లా ప్రతినిది, జనవరి 11, (జనంసాక్షి):** కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గిరి ప్రదక్షణకు మరికల్ భక్తులు, అయ్యోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శనివారం తరలి వెళ్లారు. మరికల్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగబోయే గిరి ప్రదక్షణ కార్యక్రమానికి మరికల్ నుంచి విశ్వాహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బీజేపీ నాయకులు, భక్తులు యువకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# శరీర దృఢత్వం కోసం క్రీడలు ఎంతో ముఖ్యం

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- నేటి సమాజంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





**కల్వకుర్తి, జనవరి 11, (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఈదమ్మబండ తాండాలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శరీరాన్ని దృఢత్వాన్ని పెంపొదిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడల ద్వారా స్నేహ బంధాలు బలపడతాయని నేటి సమాజంలో ఆరోగ్యంగా ఉండాలంటే జీవన విధానం మార్చుకొని క్రీడల మీద ఆసక్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు దశరత్ నాయక్, విజితా రెడ్డి, అనురాధ పత్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీలు వెంకటయ్య గౌడ్, హైజాక్, మాజీ ఎంపీటిసిలు జ్యోతి నిరంజన్, హనుమంత్ నాయక్, మాజీ సర్పంచ్లు అంజి, అపర్ణ తిరుమల రావ్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, తాండా పెద్దలు ఆర్గనైజర్స్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**కృష్ణ, జనవరి 11, (జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సి గ్రామ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముందుగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేయడం జరిగింది. అనంతరం సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. గ్రామాలలో బాలికా విద్యను మరింత ప్రోత్సహిస్తూ, బాల్య వివాహాలను తగ్గించడంలో మనదైన పాత్రను పోషిస్తూ, బాలికల, మహిళల విద్యాభివృద్ధికై మనవంతు కృషి చేస్తూ మనమంతా సావిత్రి బాయి బాటలో కొంతైనా నడుద్దాం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, పాఠశాల ఉపాధ్యాయ బృందం రమేష్, నరసింహులు, నరేందర్, భారతి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ కాలనీ చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

- ఎన్జీవోస్ కాలనీ వాసుడు ఆనంద్ కుమార్



**నర్సాపూర్, డిసెంబర్ 11, (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎన్జీవోస్ కాలనీవాసులు పి. ఆనంద్ కుమార్ కోరారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ హైదరాబాద్-మెదక్ 765 జాతీయ రహదారిపై వాహనాలు అతి వేగంగా వస్తున్నాయని, ఎన్జీవోస్ కాలనీ ప్రజలు రోడ్డు దాటేందుకు భయపడుతున్నారన్నారు. కాలనీలో విద్యాసంస్థలు డంగోరి ఆసుపత్రి వంటివి ఉండటంవల్ల ప్రజలు పిల్లలు వెళ్లడం జరుగుతుందన్నారు ప్రజలు, విద్యార్థులు భారీ ఎత్తున రాకపోకలు సాగిస్తారని తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి దీని దృష్టిలో ఉంచుకొని ఉన్నత అధికారులు కాలనీకి వెళ్లే చౌరస్తాలో స్పీడ్ నియంత్రణ సూచికలను అదేవిధంగా ప్రజలు చిన్నపిల్లలు రోడ్డు క్రాస్ కోసం జీబ్రా లైన్లను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు వెంటనే స్పందించి ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చెయ్యాలని ఆయన ఉన్నతాధికారులకు కోరుతున్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



**బిజినేపల్లి, జనవరి 11, (జనంసాక్షి):** గద్వాల జిల్లాలో గత తొమ్మిది 10వ తేదీలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో బిజినేపల్లి మండలంలోని మహదేవుని పెట్, వట్టెం, మంగనూరు, గ్రామాలకు చెందిన 19 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారని కోచ్ ధనలక్ష్మి తెలిపారు. వీరిలో ఐదు మంది విద్యార్థులు వైష్ణవి, యస్మిన్, సంధ్య, హరిత, ప్రవళిక, గోల్డ్ మెడల్ సాధించగా వినతి, ఐశ్వర్య, ద్రాక్షావల్లి, కార్తీక్, నిశాంత్ సిల్వర్ మెడల్స్ సాధించగా సాయిరాం, అంజలి, లవన్, ప్రేమ్ సాగర్, ఆలీ విద్యార్థులు బ్రాంచ్ మెడల్స్ సాధించారని తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను టైక్వాండోస్ స్టేట్ సెక్రటరీ మాస్టర్ శ్రీహరి, జిల్లా సెక్రెటరీ శేఖర్ విద్యార్థులను అభినందించారు.

## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం

- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. వడ్డెరలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్టపాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## రేణుకా మాత ఆలయంలో చోరీ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో శ్రీ రేణుకా మాత (ఎల్లమ్మ) ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయ మండపంలోకి ప్రవేశించి ఎస్‌ఎస్ డోర్‌ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారంను ధ్వంసం చేసి హుండీ లోని నగదును అమ్మవారి రెండు ముక్కుపుడకలను దోచుకెళ్లారు. ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌ఎస్ డోర్, తలుపు ప్రధాన ద్వారం తాళం పగలగొట్టిలోనికి వెళ్లిన దొంగలు మండపంలోని హుండీని ఆలయానికి కొద్ది దూరం వరకు తీసుకెళ్లారు. తాళం పగులగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు. కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మమ్మద్ గౌస్ చెప్పారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఆలయంలోని అన్ని సీసీ కెమెరాల లైవ్ ఫుటేజీని పరిశీలించగా ఆలయ మండపంలోని సీసీ కెమెరాల్లో దొంగతనం జరిగిన తీరు రికార్డు అయింది. ఒక వ్యక్తి తలుపు పగలగొట్టి హుండీ తీసుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయింది.

## నూతన సాంకేతిక పరిజ్ఞానంతో 10 సెల్‌ఫోన్లు పట్టుకున్న పోలీసులు



**తూప్రాన్, జనవరి 11, (జనంసాక్షి):** తూప్రాన్ మండలంలో వివిధ ప్రదేశాల్లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సిఈఐఆర్ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 10 ఫోన్లని ట్రాక్ చేసి తూప్రాన్ డిఎస్పి, వెంకట్ రెడ్డి తూప్రాన్ సిఐ రంగా కృష్ణ చేతుల మీదుగా పదిమందికి అందజేయడం జరిగిందని ఎస్ఐ శివానందం తెలిపారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సెల్ఫోన్ పోగొట్టుకున్న వారు వీలైనంత త్వరలో సమాచారం అందించాలని నూతనంగా వచ్చిన సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్లు కనిపెట్టి అందజేస్తామని తెలిపారు.

## శ్రీ తిమ్మప్పస్వామి దేవాలయంలో అన్నదానం



**మల్దకల్, జనవరి 11, (జనంసాక్షి):** కలియుగ వైకుంఠంగా పేరు గాంచిన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. దేవాలయానికి ఉదయం నుండే భక్తుల ఉండటంతో దేవాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మల్దకల్ గ్రామానికి చెందిన పి.మన్విత సంతోష్ కుమార్ కూతురు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి, మధుసూదనాచారి, రవిచారి ఆర్య వైశ్య సంఘం నాయకులు మనసాని నాగరాజు, మాజీ సర్పంచ్ నరేందర్, ఉప్పరి నారాయణ, నాయక మధు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**గద్వాల నడిగడ్డ, జనవరి 11, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో శనివారము శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మధులిక రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము మకర సంక్రమణము నుండి ఉత్తరాయన పుణ్యకాలము ప్రారంభమవుతుందని అన్నారు. పర్యావరణంలో కాలుష్యం నివారించడం కోసం పరిరక్షణ పెంపొందించే విధంగా వేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని సంధ్య శ్రీనివాస రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**కొమురవెల్లి, జనవరి 11, (జనంసాక్షి):** ఆటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సంక్రాతి పండుగను పురస్కరించుకొని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొమురవెల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహింస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. టోర్నమెంట్‌కు ముఖ్య అతిదిగా హాజరైన ఎమ్మెల్యే పల్లాకు టోర్నమెంట్ నిర్వాహకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. క్రీడలు దేహదారుడ్యా,మానసిక ఉల్లాసనికి దోహద పడతాయన్నారు. ఉమ్మడి వరంగల్ నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందరిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువత క్రీడాల్లో రానించాలన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో రానించాలనుకున్న క్రీడాకారులకు తనవంతు ప్రోత్సహం ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా వున్నా క్రీడాకారులను ఓకే చోటకు చేర్చి టోర్నమెంట్ నిర్వహించిన బొంగు రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందించారు. క్రీడాలలో గెలుపోటములు సహజమాని ఓడినవారు ఓటమిని గుణపాఠంగా తీసుకొని తద నంతరం విజయం సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం, మాజీ జడ్పీటీసీ సిద్దప్ప, మాజీ ఎంపీపీ కీర్తనకిషన్ సీనియర్ నాయకులు గదరాజు చెందు, సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, పచ్చిమడ్ల స్వామి గౌడ్, ఎర్పుల మహేష్, గొల్లపల్లి ఆంజనేయులు, కొండ శ్రీధర్, మండలవ్యాప్తంగా 20 జట్ల వాలీబాల్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ఆపరేటర్, లైన్‌మెన్‌లను తొలగించాలి : రైతులు డిమాండ్



**మాగనూరు, జనవరి 11, (జనంసాక్షి):** మండల పరిధిలోని కోల్పూర్ గ్రామంలో ఉన్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో పనిచేసే సబ్ స్టేషన్ ఆపరేటర్, కోల్పూర్ లైన్ మెన్ మన్యంలను తొలగించాలని కోల్పూర్, మంది పల్లి రైతులు. ముడుమాల్ బి ఎత్తిపోతల పథకం చైర్మన్ స్వామి గౌడ్, పుంజ నూరు ఏ ఎత్తిపోతల పథకం చైర్మన్ శ్రీనివాస్ కోరారు. శనివారం కోల్పూర్ సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసివారు మాట్లాడుతూ కొల్పూరు గ్రామంలో పనిచేసే లైన్మెన్ మన్యం, అదే గ్రామానికి చెందిన ప్రైవేట్ వ్యక్తితో పనులు చేయిస్తూ నెలలో రెండుసార్లు మాత్రమే గ్రామానికి వస్తారని ఆరోపించారు. విద్యుత్‌లో వోల్టేజ్‌తో మోటర్లు సక్రమంగా నడవడం లేదని లైన్ మెన్‌కు రైతులు ఫిర్యాదు చేస్తే కనీస బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతారని వారన్నారు. లైన్మెన్ మన్యంకు రైతులు ఫోన్ చేస్తే చాలా దురుసుగా ఏ పై అధికారికి ఫోన్ చేసి చెప్పుకుంటారు. చెప్పుకో ఏం చేసుకుంటారు. చేసుకో నాఇష్టం వచ్చినప్పుడు విధుల్లోకి వస్తా నాఇష్టం వచ్చినప్పుడు డ్యూటీ చేస్తా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో అంటూ లైన్మెన్ మన్యం దురుసుగా మాట్లాడారాని రైతులు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఎత్తిపోతల పథకాలు నడవాలంటే సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై ఉందని సరఫరా కాని పక్షంలో లిఫ్టు ఆధీనంలో దాదాపుగా కోల్పూర్ మందిపాల్ అడవి సత్యారం గజరం దొడ్డి పుంజునూర్ గ్రామాల రైతులకు నీరు అందకుండా పంటలు వట్టి పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్ లోవోల్టేజ్ కలగకుండా సక్రమంగా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. రైతులు రాజు రంగనాథ్ కృష్ణయ్య తయప్ప కోరుతున్నారు.

## ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి, పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఏర్రమంజలి దత్తు మాట్లాడుతు వడ్డెర ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డెర ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సూచించారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట రాములు, సహాయ కార్యదర్శి గంగప్ప, కోశాధికారి కృష్ణ, ఆ సంఘం నాయకులు వెంకట్ రాములు, బాలరాజ్, బసప్ప, పెద్దలు బైరంకొండ రాములు, ఆశప్ప, మల్లికార్జున్, బసప్ప, మక్తలయ్యా, రాములు, ఆషప్ప తదితరులు పాల్గొన్నారు.



## టౌన్ అధ్యక్షుడిని సన్మానం చేసిన బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు

**మఖ్తల్, జనవరి 11, (జనంసాక్షి):** బీజేపీ పార్టీ మక్తల్ టౌన్ అధ్యక్షుడుగా ఎన్నికైన బాయికటి రాజశేఖర్ రెడ్డిని బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి రిజర్వేషన్లు ఎస్సీ ఉపకులకు సమాన వాటా ఇచ్చి సమన్యాయం చేయడానికి న్యాయపరమైన చిక్కులు తొలగించడాని గుర్తు చేసి రాష్ట్రాలకు విస్తృత అధికారాలు ఇవ్వడంలో పార్టీ కృషిని హర్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిస్కారం కు కృషి చేయాలని కాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేసే విదంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంత్, పొలప్ప, సారాయి హన్మంత్, జగ్గలి తాయప్ప, ఏలిగాండ్ల బాలప్ప, సారాయి హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# మతి స్తిమితం కోల్పోయి పాదయాత్రలా?

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవినాయక్



**ఖిల్లా ఘనపురం, 11 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో శనివారం పత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విలేకరులతో రవి నాయాల మాట్లాడుతూ, మాజీ ఎంపిపి ఆధ్వర్యంలో నిన్న కర్నె తండా నుండి వనపర్తి ఆర్‌డిఓ కార్యాలయం వరకు చేసిన పాదయాత్ర వల్ల గిరిజన రైతులకు వచ్చే లాభం ఏమి లేదు పాదయాత్రలు కాదు పదవి లేక పిచ్చియాత్రలకు పునుకున్నారని గతాజి ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు చేయాలని పనులు ఇప్పుడు ఎలా చేస్తారు. మాజీ ఎంపిపి తన సొంత రాజకీయాల కోసం గిరిజన రైతులని వాడుకుంటూ వారిని మభ్యపెడుతూ పాదయాత్రల పేరుతో మోసం చేస్తూన్నరని ప్రజలందరూ వీటిని గమనిస్తూనే ఉన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారు అని అన్నారు. మాట్లాడుతూ అధికారంలో ఉంటే ఒకలాగా అధికారం లేనప్పుడు ఒకలాగా ఉండటం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ నాకే సాధ్యమైతది గతంలో షాపూర్ శివారు కర్నే తండా శివారులో ఉన్న రాజ వంశీకుల భూములు దాదాపు 450 ఎకరాల భూములను గత 100 సంవత్సరాలు పైనుంచి ఆ భూముల చుట్టూ ఉన్న గిరిజన తండావాసులు రైతులు ఆ భూములలో వ్యవసాయం చేస్తూ వస్తున్నారు. ఆర్డిఓ ద్వారా గణపురం మండలం రెవెన్యూ అధికారుల ద్వారా విచారణ చేసి వాటికి సంబంధించిన ఫైలును ఆర్డిఓ దగ్గర ఉందని, 2020లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. మర్చిపోయారా, 2020 నుండి 2023 వరకు సీలింగ్ యాక్ట్ కింద గిరిజన రైతులకు అట్టి గిరిజన రైతులకు పట్టలు ఎందుకు ఇవ్వలేదు ఎందుకు ఇప్పించలేదు అని ప్రశ్నిస్తున్నాం అధికారంలో ఉన్నప్పుడు గిరిజనులు మీకు గుర్తు రాలేదా ఇప్పుడు పాదయాత్ర తోనే మీకు గుర్తుకువచ్చారా కేవలం ఇది అధికారం కోల్పోయి స్పృహ కోల్పోయి ఏమి చేయాలో తెలియక ఇలాంటి చౌక బోరు పాదయాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాజా వంశికుల భూమలను అక్కడ ఉన్న గిరిజన రైతులకు పట్టలు ఇప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, సింగల్ విండో వైస్ చెర్మన్ క్యామ రాజు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కే.బాలరాజు, ఆగారం ప్రకాష్, ముజహీద్, గౌస్ పాల్గొన్నారు.

# ఖిల్లాలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**ఖిల్లా ఘనపురం, 11 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణ ఆవరణలో శనివారం వడ్డెర సంగం నాయకుల అద్వర్యంలో వడ్డే ఓబన్నా జయంతి వేడుకల సందర్బంగా ఓబన్నా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు దసార్ల భూమయ్య మాట్లాడుతూ, వడ్డే ఓబన్న 1816 జనవరి 11 నాఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమలోని రేనాడు ప్రాంతంలో జన్మించాడు. నల్లమల ప్రాంతం చుట్టూ బ్రిటీష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు, బోయలు, చెంచులు మొదలైన క్రూరమైన సంచార జాతులకు నాయకత్వం వహించిన అధిపతిగా, వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో మెరుగైన స్థానానికి అర్హుడు అని నరసింహా రెడ్డికి ప్రధాన సహచరుడిగా, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి తన యజమాని కుటుంబాన్ని రక్షించడంలో వడ్డే ఓబన్న పోషించిన పాత్ర కూడా ఎంతో కీలకం కాగా వడ్డె ఓబన్న సంచార తెగలకు మాత్రమే కాకుండా, భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందని భారతదేశంలోని బహుజనులందరికీ గర్వకారణం అని భూమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జి.బుచ్చిబాబు గౌడ్, మాజీ జెడ్పిటీసీ సామ్యా నాయక్, మాజీ మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఆగారం ప్రకాష్, వడ్డే మల్లేష్, శ్రీరాములు, బిచ్చుపల్లి, చెన్నయ్య, రాజు, డ్రైవర్ విజయ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతికి ప్రతీక ముగ్గు



**వనపర్తి బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** అనాదిగా వస్తున్న భారతీయ సంస్కృతికి ప్రతీకలు ముగ్గులు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు నలభై మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ వేల సంవత్సరాల కిందటి నుండే ముగ్గులు వేసే సంప్రదాయం మన దేశంలో ఉందని ఆయన అన్నారు. ఇప్పటికీ పల్లెటూళ్ళలో తమ ఇళ్లను పేడతో అలికి రంగవల్లులతో అలంకరించుకునే ఆనవాయితీని మనం చూడవచ్చని ఆయన తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన శివమ్మ (ప్రథమ), సునీత (ద్వితీయ), ఉషారాణి (తృతీయ)లకు వరుసగా ఐదువేలు, మూడువేలు, రెండువేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్, జయంత్ రెడ్డి, రాజకీయ నాయకులు రాజేంద్ర ప్రసాద్, కురుమయ్య, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య, రాముడు, పర్వతాలు, రాజగౌడ్, రవీందర్ గౌడ్, రవి కుమార్, శ్రీ లక్ష్మీ, కవిత, జ్యోతి, శ్రావణి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఖమ్రుద్దీన్‌కు హాఫీజ్ పట్టా ప్రదానం



**వనపర్తి, జనవరి 11, (జనంసాక్షి):** జిల్లా కేంద్రానికి చెందిన మున్సిపల్ టౌన్ ప్లానర్ మహ్మద్ నజీబుద్దీన్ ఆహ్మాద్ కుమారుడైన మహ్మద్ ఖమ్రుద్దీన్ పవిత్ర ఇస్లామిక్ గ్రంథమైన ఖురాన్‌ను కంఠస్థం చేసినందుకు శనివారం స్థానిక క్రౌన్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో హాఫిజ్ పట్టా సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. మదర్సా అన్వారుల్ హస్నాత్ లిల్ బనాత్‌లో హాఫిజ్ ఇలియాజ్ నేతృత్వంలో ఖురాన్‌ను కంఠస్థం చేసిన ఖమ్రుద్దీన్‌కు హైదరాబాద్‌లోని ప్రసిద్ద అరబిక్ యూనివర్సిటీయైన జామియా నిజామియా హెచ్ఓడి మౌలానా మహ్మద్ ముఫ్తి ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా హాఫిజ్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మౌలానా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులో 30 పర్వాలు కలిగిన ఖురాన్‌లోని అరబిక్ పదాలను కంఠస్థం చేయడం పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఖురాన్ సూక్తులను పఠించడం కఠోర సాధన ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇస్లామిక్ స్కాలర్లు మౌలానా ఇస్మాయిల్, మౌలానా సఫీర్ అహ్మద్, మౌలానా హసీబొద్దీన్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నేతివానిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 11, (జనంసాక్షి):** మండల పరిధిలోని నేతివానిపల్లి, తాండ గ్రామంలో శనివారం ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి, క్రికెట్, కబడ్డీలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు ప్రతి ఒక యువత చదువు, క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగాదృఢత్వం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, భగీరథ వంశీ, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** కీర్తిశేషులు గోనూరు యాదగిరి స్మారకథం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సంక్రాంతి రంగవల్లులు

- బహుమతులు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతులు



**మఖ్తల్, జనవరి 11, (జనంసాక్షి):** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి లలిత దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి రంగవల్లుల పోటీలను పట్టణంలోని సత్యసాయి ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలకు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. అనంతరం చూడ చక్కటి రంగవల్లులతో గొబ్బెమ్మలతో ముగ్గులు వేసి అలరించగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు బహుమతులను అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ నియోజవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జాగ్రత్తగా జరుపుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగకు అందరూ ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గవినోల్ల రాధా లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, చంద్రకాంత్ గౌడ్, రాములు, గొల్లపల్లి నారాయణ, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, నూరుద్దీన్, ఫయాజ్, శంషుద్దీన్, వేణు గౌడ్, విజయ్ గౌడ్, వాకిటి భాస్కర్, నీలగౌడ్ మహిళా నేతలు, పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ డా. వాకిటి శ్రీహరి



**కృష్ణ, జనవరి 11, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గంలో క్రిష్ణ మండలం ముడుమాల్ గ్రామానికి చెందిన లక్ష్మీకి సిఎం సహాయ నిధి చెక్కును అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరి. కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, తిమ్మప్ప, గడుగు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ఉర్కొండ, జనవరి 11, (జనంసాక్షి):** మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన కదిరే లక్ష్మణ్ యాదవ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. లక్ష్మణ్‌తో చదువుకున్న తోటి మిత్రులు అందరు కలిసి లక్ష్మణ్ దశదిన కర్మ సందర్భంగా కుటుంబాన్ని పరమర్శించి 11వేల రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అరెడ్ల అశోక్ రెడ్డి, మావిళ్ల శంకర్ గౌడ్, తాళ్ల బాలస్వామి, కదిరే ఆంజనేయులు, గోపి, లవకుశ పాల్గొన్నారు.

## పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో బిజెపినీ పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతున్న నారాయణపేట మండల బిజెపి అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా రాజకీయంగా గత పడెళ్లనుంచి తన భర్త శాయి బాన్న ప్రోద్భలంతో రానిస్తున్నాననిఅన్నారు.ఇదివరకు బిజెపి నుంచి బైరం కొండ ఎంపిటిసిగా ప్రజా సేవా చేశానని తెలిపారు. తన సామర్థ్యాన్ని గుర్తించి మండల బిజెపి మొట్ట మొదటి మహిళా అధ్యక్షులుగా ఎన్నికున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో బిజెపిని పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. తనను మండల అధ్యక్షులుగా ఎన్నికున్న కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్ములమ్మ నూతన చైర్మన్ వెంకట్ రాములు, డైరెక్టర్ చందూకు సన్మానం



**గద్వాల నడిగడ్డ, జనవరి 11, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా జమ్ములమ్మ పరశురాముడు స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా వెంకట్రాములు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జమ్ములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ చందూను శాలువ పూలమాలతో సన్మానించారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అలియాస్ అంజి, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం నాయకులు ఎస్‌విఆర్ రాజు యాదవ్, 24వ వార్డు గోపాల్, బుల్లెట్ లక్ష్మన్న, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ విద్యాపీఠం విభాగ్ స్థాయి క్రీడా పోటీలు

- క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- శిశుమందిరాలు భావి భారత పౌరుల నిర్మాణ కేంద్రాలు
- శిశుమందిర్ పూర్వవిద్యార్థినని చెప్పుకోవడానికి ఎంతో గర్విస్తాను
- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మఖ్తల్, జనవరి 11, (జనంసాక్షి):** శ్రీ సరస్వతి విద్యాపీఠం పాలమూరు విభాగం పోటీలు మక్తల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రిటైర్డ్ పీఈటీ గోపాలం పర్యవేక్షణలో క్రీడలు ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు సాగే క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అఖండ జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించగా పాఠశాల భవన నిర్మాణ అధ్యక్షులు కొండయ్య విద్యాపీఠం ధ్వజారోహణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థి శారీరకంగా మానసికంగా అన్ని విధాలుగా ఎదగడంతో పాటు నాయకత్వ లక్షణాలు సమయపాలనను నేర్చుకుంటారని తెలియజేశారు. శ్రీ సరస్వతీ శిశు మందిరాలు కేవలం పాఠశాలలుగా కాకుండా సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప సామాజిక కేంద్రాలుగా పనిచేస్తాయని కొనియాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థినని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అన్ని రంగాలలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలపడానికి అనునిత్యం కృషి చేస్తున్నాయని తెలియచేశారు. సరస్వతీ శిశుమందిరాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అలాంటి పాఠశాలలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీహరిని జ్ఞాపిక శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, దేవరింటి నర్సింహారెడ్డి, ఎస్ఐ చారి, మార్కెట్ డైరెక్టర్ పసుల రంజిత్ రెడ్డి, విద్వత్ సమితి లక్ష్మయ్య గౌడ్, శైక్షణిఖ్ ప్రముఖ్ కృష్ణ మోహన్, అధ్యక్షులు రఘుప్రసన్న భట్, మనసాని వెంకటేష్, కావలి వెంకటేష్, తపస్ రవీందర్, పూర్వ విద్యార్థులు శ్రీను, నాగరాజు గౌడ్, నర్సింహా, ఆచార్యులు మాతాజీలు విద్యార్థులు తల్లి దండ్రులు పిఈటిలు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా సభ్యులు రవి నాయక్‌కు ఘన సన్మానం



**ఖిల్లా ఘనపురం, 11 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని సూర్యకాండ కు చెందిన మూడవత్ రవి నాయక్ జాతీయ దిశా వనపర్తి జిల్లా సభ్యులుగా జతీయ రూరల్ డెవలప్మెంట్ ఆఫ్ మినిస్ట్రీ ద్వారా దిశా కమిటీ జిల్లా సభ్యునిగా నియమించిన కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో రవి నాయక్ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం రవి నాయక్ మాట్లాడుతూ, మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి దిశా కమిటీ వనపర్తి జిల్లా సభ్యులుగా నియమించిన జాతీయ రూరల్ డెవలప్మెంట్ మినిస్ట్రీ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని రూరల్ డెవలప్మెంట్ నిధులపై పూర్తి జిల్లా వ్యాప్తంగా సమాచారంతో జరగబోయే అభివృద్ధిలో పాలు పంచుకుంటూ నీ భద్ధతతో పాటుపడుతూ అధికారులు కానీ ప్రజలకు కానీ మా వంతు సహాయ సహకారం అందిస్తూ అవినీతి కి తావు లేకుండా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గోపాల్ నాయక్, లచ్చి రెడ్డి, యువ నాయకులు నవీన్, రాములు నాయక్, ముజహీద్ గౌస్ పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**చారకొండ, జనవరి 11, (జనంసాక్షి):** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరం లాంటిదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లి, దొంతులగుట్టతండాకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు అదేవిధంగా మండలంలోని గైరాన్ తండాలో నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవణ నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని తండా వాసులు ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సానుకూలంగా స్పందించి తండా అభివృద్ధికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్షీరలింగేశ్వర జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ, జనవరి 11, (జనంసాక్షి):** నా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణా మండల కేంద్రంలో ఈ నెల 13,14,15న జరుగు క్షీరలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా ఏర్పాట్లను మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా.వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చారకొండ, జనవరి 11, (జనంసాక్షి):** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఎల్క శ్రీను ఆనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ఎల్క శ్రీను మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.

### జమ్ములమ్మ, పరశురాముడు దేవస్థానం

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**గద్వాల నడిగడ్డ, జనవరి 11, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ జములమ్మ అమ్మవారి పరుశరాముడు దేవస్థానం నూతన చైర్మన్ డైరెక్టర్స్ పాలక మండలి ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే దంపతులకు ఈవో, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకి గజమాలతో సత్కరించి ఆలయ కమిటీ నూతన చైర్మన్ డైరెక్టర్స్ ఘనంగా స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారు పరుశురాముడు దేవస్థానం నందు ఎమ్మెల్యే దంపతులు నూతన పాలకమండలి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది. దేవాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యేకి సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నూతనంగా నియామకంమైన చైర్మన్, డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేశారు.నూతనంగా జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ బోయ వెంకట్ రాములు, డైరెక్టర్స్‌కు ఎమ్మెల్యే దంపతులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, వినియోగదారుల ఫోరం రాష్ట్ర మాజీ



చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి మాజీ ఛైర్మన్ చెన్నయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఆలయం చైర్మన్ సతీష్, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్స్, మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీను, నాగలత రామకృష్ణ శెట్టి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

## క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు



**చారకొండ, జనవరి 11, (జనంసాక్షి):** చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదిన పండుగను పురస్కరించుకొని జూపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ పోటీలను వెల్దండ మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటుగా క్రీడలలో రాణించాలని అన్నారు. యువతపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. యువతి యువకులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ముస్తఫా, డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బాలరాజు, సీనియర్ నాయకులు రాముల యాదవ్, జంగయ్య యాదవ్, ఎండి సిరాజ్ గవర్నమెంట్ నిర్వాహకులు ప్రశాంత్ తిరుపతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

- **పాడి రైతులకు 16 లక్షల రుణాల పంపిణీ**
- **హాజరైన రీజియన్ హెడ్ నర్సింగరావు**

**ఉర్కొండ, జనవరి 11, (జనంసాక్షి):** మండలంలోని జగబోయినపల్లి గ్రామంలో హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు డైరీ రుణాలు 1600000/- లక్షలు లోన్స్ పంపిణీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి హెరిటేజ్ డైరీ హైదరాబాద్ రీజియన్ హెడ్ నర్సింగ్ రావు రావడం జరిగింది. హెరిటేజ్ డైరీ మిడ్జిల్ బీఎమ్‌సి పరిదిలో జగబోయినపల్లీ పాలు పోసే పాడి రైతులకు ఒక్కోరికి 50000/- చొప్పున 32 మందికి పాడి రైతులకు 1600000/-పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ రీజినల్ హెడ్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీలో పాలు పోసి ప్రతిపాడి రైతుకు హెరిటేజ్ డైరీ పాడీ రైతుల అభివృద్ధి కొరకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంద



న్నారు. పాడి రైతులకు ఉచితంగా రెండు లక్షల ప్రమాద బీమా కల్పిస్తుందన్నారు. సబ్సిడీ ద్వారా దాన కాల్షియం, మినరల్ మిక్సర్స్, నట్టాల మందులు పంపిణి చేస్తున్నామన్నారు. పాదిరైతులకు పాల బిల్లులు నేరుగా పాడి రైతుల ఖాతాల్లోకి వేయడం జరుగుతుంది అని వివరించారు. పాడి రైతులకు ఆర్థిక అభివృద్ధి తోడుపాటుకు డెయిరీ లోన్స్ అందించడం జరుగుతుంది అని అన్నారు. హెరిటేజ్ డైరీలో పాలు పోసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క



కార్యక్రమనికి మిడ్జిల్ ప్లాంట్ మేనేజర్ స్వామి గౌడ్, డాక్టర్ ప్రభాకర్, సూపర్ వైజర్ కార్తిక్, జగబోయిన్పల్లి ఏజెంట్ రవి, మల్లేష్, శ్రీను, శివడాట్ట, కృష్ణయ్య వెంకటేష్, శివ, పాడిరైతులు పాల్గొన్నారు.

---

## నరసింహారెడ్డి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్**



**సదాశివపేట, జనవరి 11, (జనంసాక్షి):** క్రీడాకారులు ప్రతిభ కనబరిచి విజయం సాధించేందుకు కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ అన్నారు. శనివారం మండల పరిధి వెల్టూరు గ్రామంలో కీర్తిశేషులు స్వర్గీయ పబ్బాతి నరసింహారెడ్డి స్మారక, వెల్టూర్ ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్‌ను చింతా సాయినాథ్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలిక్కి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని అన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. టోర్నమెంట్ నిర్వాహ కులు పిఎసిఎస్ చైర్మన్ పబ్బాతి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ విజేత జట్టుకు 40, వేలు, రన్నర్ జట్టుకు 20 వేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పబ్బాతి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, మాజి సర్పంచ్ గడ్డమీది సత్యనారాయణ, నాయకులు చోటు, సురేష్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

---

## క్రీడలతో సోదర భావం పెంపొందుతుంది

- **బిఆర్ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి**





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** పండగ వేల గ్రామంలోని యువకులంతా ఐకమత్యంతో... సోదర భావంతో కలిసిపోయేందుకు ఈ క్రికెట్ పిపిఎల్ పోటీలు దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ యాబన్నగారి రవితేజ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో శనివారం పైతర ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలను కొబ్బరికాయ కొట్టి టాస్ వేసి ప్రారంభించారు. ఈపిపిఎల్ సీజన్ 2 పోటీలకు గ్రౌండ్ స్పాన్సర్ టిపిసిసి నర్సాపూర్ నియోజకవర్గ డెలిగేట్ సోమన్న గారి రవీందర్ రెడ్డి గ్రౌండ్ స్పాన్సర్ కాగా, నాలుగు జట్లకు లోకల్ బాయ్స్ జట్టుకు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, గల్లీ క్రికెటర్స్ జట్టుకు సమరసింహారెడ్డి, 11 స్టార్స్ జట్టుకు ఏ ఆదం, సూపర్ స్టార్స్ జట్టుకు వెల్మకన్నె ఎల్లేశం టీ షర్ట్స్ స్పాన్సర్స్‌గా, అలాగే బ్యాట్స్ స్పాన్సర్లు కుమ్మరి సత్యం, మహేశ్వర్ రెడ్డి, బాల్స్ పాన్సర్ జంగం రాజు, వాటర్ స్పాన్సర్ కుమ్మరి శివకుమార్ వ్యవహరిస్తుండగా, గెలిచిన జట్లకు విన్నర్‌కు 20 వేల రూపాయలు, రన్నర్‌కు 10000 రూపాయల నగదు ప్రైజ్ తో పాటు, ట్రోఫీలను బి ఆర్ ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి అందజేయనున్నారు. ఈ సందర్భంగా రవితేజ రెడ్డి మాట్లాడుతూ స్పాన్సర్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు టీంల కెప్టెన్లు బండాల లక్ష్మణ్, రాపోల్ రన్వీర్, కుమ్మరి నరేష్, నాగరాజు గౌడ్లతో పాటు రాజా గౌడ్, భూమయ్య, బోయిని ఆంజనేయులు, జీవయ్య యువకులు పాల్గొన్నారు.

---

## పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట, జనవరి 11, (జనంసాక్షి): పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో సదాశివపేట పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీతా వైద్యం కిషోర్, పద్మశాలి సంఘంజిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట హరి హర కిషన్ పుండరీకం, చేనేత సహకార సం ఘం అధ్యక్షుడు చింత ఆనంద్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జనార్ధన్, కార్యదర్శి మల్లేశం, కోశాధికారి చింత చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రవీందర్, ఉపాధ్యక్షులు చిలువరి వెంకటేశం, పద్మశాలి సంఘం సభ్యులు గుజ్జరి ఆంజనేయులు, అడ్డగట్ల మనోహర్, వెంకటాపురం జీవన్, చిలువరి రవి, రుమాండ్ల రాజు, కలెంల సుభాష్, చింత ఆదర్శ్, పాల్గొన్నారు.

---

## "ఘనంగా కోడార్రై విశేషప్పాట్"



**చేర్యాల, జనవరి 11, (జనంసాక్షి):** ధనుర్మాసంలో చివరి మూడవ రోజు గోదా దేవి సాక్షాత్ భగవానుడి శ్రీకృష్ణుడితో కలిసి గోదాదేవి భక్తులు కూడి ఆరగించే రోజు శనివారం శ్రీ వేణుగోపాలస్వామి కోవెలలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు సేచా చార్యులు నిర్వహణలో రాజు స్వామి ఘనంగా నిర్వహించారు. ఈ లోకంలో భక్తి ప్రేమతో ఆ దేవుడిని అయినా పొందడం సులభం అని అది గోదా తల్లి ఆచరించి చూపిందని ప్రతి వారిలో పక్కవాటిలో భగవంతుడిని చూడాలని అప్పుడే ద్దైవం మన పక్కన ఉంటాడని ధనుర్మాసం నేర్పినది ఇదేనని రాజు స్వామీ పాశూరంను తెలుగులో అనువదిస్తూ తెలిపారు. 13 భోగి రోజు గోదా రంగనాథ కళ్యాణం ఉంటుందని భక్తులు పాల్గొని తరించాలని రాజు స్వామీ అన్నారు. ఈ విషేశప్పట్టు లొసరోజని పద్మ లక్ష్మీ, అనూరాధ, హరిన, భవానితో పాటు సుమారు 100 మంది మహిళలు పాల్గొని ప్రసాదాన్ని మోచేతి నుండి కారుతుంటే తినడమే నేటి పా షు రా ప్రత్యేకం అని అన్నారు.



# సప్తవర్ణ శోభితం

- అవనిపై విరిసిన హరివిల్లు
- మనసు దోచిన రంగువల్లులు
- 'జనంసాక్షి' ముగ్గుల సందడి
- సంగారెడ్డి శిల్ప వెంచర్‌లో ముగ్గుల పోటీలు

తెల్లటి ముగ్గు తరుణీమణుల వేలి కొసల నుంచి జాలు వారుతుండగా.. ముత్యాలను పేర్చినట్టు చుక్కలను పెట్టుకుంటూ.. చాకచక్యంగా వాటిని కలుపుతూ.. ప్రకృతి వర్ణాలను అద్దుకుంటూ సంక్రాంతి సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా.. అతివల సృజనాత్మకతతో సప్తవర్ణ శోభితమైన ముగ్గులతో శనివారం అవని మురిసింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శిల్పా వెంచర్ సంజీవిని హనుమాన్ దేవాలయ ఆవరణలో 'జనంసాక్షి' దినపత్రిక ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని హెూప్ న్యూరో ఆస్పత్రి సౌజన్యంతో ముత్యాల ముగ్గుల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందనం వచ్చింది. పుడమి తల్లికి చుక్కల శోభను సంతరించారు. రకరకాల రంగవల్లులు చిత్రించి హరివిల్లులను మైమరిపించారు.

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 11(జనంసాక్షి) :



## విజేతల వివరాలివీ..

ముత్యాల ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలుగా హెూప్ న్యూరో ఆస్పత్రి డాక్టర్ చైతన్య వ్యవహరించారు. కాగా, పోటీల్లో శిల్ప వెంచర్‌కు చెందిన లిఖిత, వర్ష ప్రథమ, అదే కాలనీకి చెందిన స్వప్న ద్వితీయ, సుజాత తృతీయ బహుమతిని అందుకు న్నారు. వైష్ణవి కన్సొలేషన్ బహుమతులను పొందారు. ముగ్గుల పోటీలలో గెలుపోద్దిన వారికి న్యాయ నిర్ణేత శ్రీమతి చైతన్య, డాక్టర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహిస్తే బాగుంటుంది : సుజాత



సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన ముత్యాలు ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తే బాగుంటుంది. ప్రాక్టీస్ తగ్గడంతో ఇప్పుడు మూడవ బహుమతి లభించిందని భావిస్తున్నాను. వచ్చే ఏడాది ప్రథము బహుమతి కోసం ప్రయత్నం చేస్తాను.

## ఎంతో ఆనందంగా ఉంది : స్వప్న



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో రెండవ బహుమతి రావటం ఆనందంగా ఉంది. నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహద పడుతున్నాయి. పోటీలు నిర్వహించిన 'జనం సాక్షి 'దినపత్రిక వారికి ధన్యవాదాలు.

## సంప్రదాయానికి 'జనంసాక్షి' పెద్దపీట : డాక్టర్ కృష్ణమూర్తి, హెూప్ న్యూరో ఆసుపత్రి



సంప్రదాయానికి 'జనంసాక్షి' దిన పత్రిక పెద్దపీట వేస్తున్నదని డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో కూడా మార్పులు వస్తున్నప్పటికీ, మహిళలు మాత్రం సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోకుండా, ఉండేందుకు జనం సాక్షి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ముగ్గుల పోటీలను ప్రోత్సహిస్తు వచ్చే ఏడాది కూడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తమ ఆసుపత్రి తరపున బహుమతులు అందిస్తామని అన్నారు.

## కళాత్మక ప్రతిభకు నిదర్శనం న్యాయ నిర్ణేత చైతన్య



మహిళల్లో దాగిన కళాత్మక ప్రతిభకు ముగ్గులు నిదర్శ నమని శ్రీమతి చైతన్య అన్నారు. 'జనం సాక్షి' ముత్యాల ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ... ముగ్గుల పోటీలు మహిళల్లో దాగి ఉన్న ప్రతిభకు నిదర్శనమన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేయగలుగుతారని అభిప్రాయపడ్డారు.

## జిల్లా స్థాయి బహుమతే లక్ష్యం లిఖిత, వర్ష



అనేకసార్లు పట్టన స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాను. ఈ ఏడాది కూడా. ప్రథమ బహుమతి రావనం ఆనందంగా ఉంది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని గెలవడమే నా లక్ష్యం. ముగ్గుల పోటీలు నిర్వహించిన జనం సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు.













# సన్నాహాక రథ యాత్రను విజయవంతం చేయండి

- ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన
- ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి



**చేర్యాల, జనవరి 11, (జనంసాక్షి):** వేల గొంతు కలు లక్ష డప్పులు సన్నాహాక రథ యాత్రను విజయవంతం చేయాలని, ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ ఏబీసీడి వర్గీకరణను చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబోయే వేల గొంతులు, లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఉమ్మడి జిల్లా కళాకారుల సన్నాహక రథయాత్ర సోమవారం సాయంత్రం 6 గంటలకు చేర్యాల పట్టణానికి చేరుకుంటుందన్నారు. డప్పులతో భారీ ర్యాలీతో స్వాగతం పలకా లని చేర్యాల పరిసర గ్రామాల మాదిగలు అధిక సంఖ్యలో హాజరై రథయాత్రకు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జ్ సనవాల ప్రసాద్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూమిగారి రాజేందర్, గద్దల మహేందర్, మల్లిగారి నర్సింహులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మల్లిగారి సంతోష్, భూమిగారి దామోదర్, ఎర్ర మైసగళ్ళ గణేష్, రామగళ్ల నాగరాజ్, భూమిగారి మధుకర్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు జంగిటి బిక్షపతి, ఆరుట్ల వినిత్, కర్రోళ్ళ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఊరిస్తున్న ఆరు గ్యారంటీలు

- ఏడాది దాటినా అమలు గాని హామీలు
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో పెల్లుబికుతున్న అసంతృప్తి




**హత్నూర, జనవరి 11, (జనంసాక్షి):** ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నేటికీ ప్రజలను ఊరిస్తున్నాయి. ఏడాది గడిచినా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నేడు రేపు అంటూ దాటవేసే ధోరణి అవలంభిస్తోందని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 5వందలకే వంట గ్యాస్ మినహాయించి మిగతా హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందని జనం పెదవి విరుస్తున్నారు. రైతు భరోసా,ఆసరా పెన్షన్ 4వేలు, వికలాంగులకు 6వేలు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఇంట్లో మహిళలకు రూ.2వేల 5వందలు, ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అంటూ బాహాటంగా వాగ్దానం చేసిన హామీలు ప్రభుత్వం అటకెక్కించిందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ పథకం కింద గత ప్రభుత్వం అందించిన రూ. లక్షా నూట పదహారుతో పాటు అదనంగా తులం బంగారం కానుకగా ఇస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఆ ఊసే ఎత్తడం లేదనే ప్రచారం జోరుగా సాగుతోంది.ఏది ఏమైనా ఆరు గ్యారంటీల అమలు కాంగ్రెస్ కు గుదిబండలాగా మారాయని చెప్పుకోవడంలో అతిశయోక్తి లేదు.

# నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**కొండపాక, జనవరి 11, (జనంసాక్షి):** దుద్దెడ చారిత్రక శివాలయం ఆరోగ్య ప్రదాత శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారము ఆయనను కలిసిన ట్రస్టు సభ్యులు ఉత్సవాలకు హాజరు కావలసిందిగా కోరారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సారెడ్డిని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను ముట్టజెప్పారు. ఆయన వెంట ఉన్న గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో విరూపాక శ్రీనివాస్ రెడ్డి, రెడ్డమైన రవీందర్, కాసం నవీన్, కందూరి ఐలయ్య, మిట్టపల్లి ఋషి, ట్రస్టు సభ్యులు మంచాల కృష్ణమూర్తి, వెంకటేశం, వడ్లకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నస్తీపూర్‌లో ప్రారంభమైన సంక్రాంతి క్రీడా పోటీలు

**హత్నూర, జనవరి 11, (జనంసాక్షి):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకున యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సంక్రాంతి క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి రోజు శనివారం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రతి యేటా సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 11వ తేదీ నుంచి 5రోజుల పాటు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్, కబడ్డీ క్రీడా పోటీలే గాకుండా కనుమ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రఘు, యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు రియాజ్ అలీ, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లిగారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ సద్దాం హుస్సేన్ పల్లె దావకానకు విరాళం

**కొండాపూర్, జనవరి 11, (జనంసాక్షి):** మండల పరిధిలోని గంగారం గ్రామంలోని పల్లె దవఖానకు వచ్చే రోగుల క్షేమంకోసం దాత ఇరవై వేల రూపాయలు పెట్టి బండలు వేయించారు. గ్రామంలోని పేద ప్రజలు అవస్థలు చూసి మనసున్న వ్యక్తిగా తనవంతుగా ఆర్థిక సహాయం చేసి మంచి మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా షేక్ సద్దాం హుస్సేన్‌కు డాక్టర్ గీతాంజలి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# భవిత కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**సదాశివపేట, జనవరి 11, (జనంసాక్షి):** సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ బాలరాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల అందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కళాశాలలో ఏర్పాటుచేసిన రంగవల్లి ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు పాల్గొని ముగ్గులు వేశారు. విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి సంక్రాంతి సంబరాలను జరిపారు. అనంతరం ముగ్గులు వేసిన ప్రతి ఒక్క విద్యార్థికి కళాశాల తరపున ప్రోత్సాహక బహుమతులు, ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూరు, జనవరి 11, (జనంసాక్షి):** నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో వారం రోజుల క్రితం దేవులపల్లి ఎల్లవ్వ మరణించినది వారికి ఆర్థిక సాయం మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ద్వారా 5000 రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ పురేందరు డాకూరి భాస్కర్ రెడ్డి, బెదురు మల్లేశం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి మల్లేశం, వంగర మల్లారెడ్డి, బండి ప్రశాంత్, కందికట్ల కనకయ్య, దేవలపల్లి రాజారావు, సంపత్, పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామంలో కారు ప్రమాదంలో మహిళ మృతి



**నంగునూర్, జనవరి 11, (జనంసాక్షి):** నంగునూరు మండలం పాల మాకుల గ్రామంలో శనివారం రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు యాన్‌హెచ్ 765 డిజీ రోడ్ పక్కన ముంద్రతి లక్ష్మి భర్త మల్లయ్య వయస్సు 57 సంవత్సరాలు నివాసం పాలమాకుల అను ఆమె నిలబడి ఉండగా సిద్దిపేట వైపు నుండి హుస్నాబాద్ వైపు వెళ్తున్న మారుతీ ఎస్ క్రాస్ కార్ నెంబర్ టియాస్ 36 జె 3969 కార్ డ్రైవర్ గుర్రాల లింగా రెడ్డి తండ్రి పేరు మాధవ రెడ్డి నివాసం హుస్నాబాద్ అను అతను కాం ణంను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరు ఇవ్వగా తలకు బలమైన గాయం అయినది, సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయినది మృతురాలు లక్ష్మి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డిగారి గోపాల్ రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మెదక్ పట్టణంలోని నవాపేట్ వీధికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ చిన్నమ్మ అయినటువంటి ఆరేళ్ల లక్ష్మీనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయమై శనివారం మధ్యాహ్నం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యులు, పద్మ దేవేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారితో హవేలీ ఘనపూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,కార్యదర్శి గడ్డమిది కృష్ణగౌడ్, కౌన్సిలర్లు భీమరి కిషోర్, ఆర్కె శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లింగ రెడ్డి, శ్యాంసుందర్, సలాం భాయ్, రామచంద్ర రెడ్డి, సాయిలు తదితరులు ఉన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**నర్సాపూర్, జనవరి 11, (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని 10,11వార్డుల్లో టీఆర్ఎస్ నాయకులు రింగుల ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై పోటీలో విజేతలుగా నిలిచిన నాగరాణి, నవ్య శ్రీ నాగలక్ష్మిలకు బహుమతులు అందజేశారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, జ్ఞానేశ్వర్ గుప్త, నాగరాజు గౌడ్, షేక్ హుస్సేన్, ఆంజనేయులు గౌడ్, వినయ్, జాన్, సద్దాం, స్వామి తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



**పాపన్నపేట, జనవరి 11, (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మహబూబ్ నగర్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి బి.పాపి రెడ్డి కుటుంబ సభ్యులతో శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సిబ్బంది ప్రతాప్ రెడ్డి శాలువాతో వారిని సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సామాజిక న్యాయం కోసం పని చేద్దాం





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 11, (జనంసాక్షి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులతో పాటు నాలుగో స్తంభమైన మీడియా కూడా కలిసి పనిచేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన న్యాయం అందుతుందని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో ఏర్పాటు చేసిన మీడియా పోలీసు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యి క్రికెట్ పోటీలో పాల్గొన్నారు. పోలీస్ టీం కెప్టెన్‌గా తాను కూడా భాగస్వామ్యం అయ్యారు. మొదట టాస్ గెలిచిన మీడియా ఫీల్డింగ్ ఎంచుకొని బరిలోకి దిగగా పోలీస్ టీం 12 ఓవర్లలో 147 అత్యధిక పరుగులు సాధించిగా 148 టార్గెట్‌తో బరిలోకి దిగిన మీడియా టీం 89/9 పరుగులు సాధించింది. ఇందులో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ 69 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ప్లేయర్‌గా బహుమతిని అందుకన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడుతూ పోలీసులతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వ్యవస్థ ప్రజా అవసరాల కోసం పనిచేస్తుందన్నారు. ఈనెల 21 నుండి మూడు రోజులపాటు జడ్పీ మైదానంలో పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఉంటుందన్నారు. మీడియా, రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల వారిగా క్రికెట్ పోటీలను తరచు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారితోపాటు సిఐలు విష్ణువర్ధన్ రెడ్డి, నాగార్జునతో పాటు సీనియర్ జర్నలిస్టులు విజయ్ కుమార్ గౌడ్, పుట్ట వెంకటస్వామి, కందికొండ మోహన్, కొండ కింది మాధవరెడ్డి, సందు యాదగిరి, సాయిలు సాగర్, దర్వేష్, వెంకటస్వామి, కిరణ్, రమేష్, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త పథకాల అమలుకు లబ్ధిదారుల జాబితా

# పారదర్శకంగా పూర్తి చేయాలి




ఏరోజుకారోజు తమ పరిధిలోని నాలుగైదు గ్రామాలలో సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈనెల 20 నుంచి 24 వ తేదీ వరకు ఆయా గ్రామాలు/ వార్డులలో ప్రజా పాలన గ్రామ సభల ను నిర్వహించి లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రకటించాలన్నారు. సభల సమన్వయం, నిర్వహణ కోసం ఒక మల్టీ డిస్ ప్లినరీ బృందాన్ని క్లస్టర్ వారీగా నియమించాలన్నారు. గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు. గ్రామ సభలలో ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి, విచారణ అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే సమయంలో అర్హులైన లబ్ధిదారుల డాటా ఎంట్రీ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీవో రామచం ద్రనాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఆర్డి ఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి జాన్ సుధాకర్, డిపిఓ కృష్ణ, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో పుంజుకుంటున్న బిజెపి

- ధారాసింగ్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు.
- రానున్న రోజుల్లో బిజెపిలోకి మరిన్ని చేరికలు
- వివిధ పార్టీల నుండి 100 మంది చేరిక
- శ్రీశైలం నిర్వాసితుల తరపున బిజెపి పార్టీ పోరాడుతుందని హామీ



**చిన్నంబావి, జనవరి 11, (జనంసాక్షి):** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు మరియు రాష్ట్ర నాయకులు ధారాసింగ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి దాదాపు 100 మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి స్వచ్ఛందంగా బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి కాక ముందుకే ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర నాయకులు దారాసింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పి ప్రజాసంక్షేమాన్ని, అభివృద్ధిని పక్కనపెట్టి అధికార పార్టీ నాయకుల సొంత లాభాల కోసం పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో మండలంలో బిజెపి పార్టీ మరింత ఊపందుకుంటుందని ఊహించని స్థాయిలో చేరికలు ఉండబోతున్నాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. అలాగే శ్రీశైలం నీటిమునకలో సర్వం కోల్పోయిన వారికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని ఆనాటి ప్రభుత్వం చెప్పిందని కానీ ఇప్పటివరకు ప్రభుత్వాలు మారిన ఉద్యోగాలు రాలేదని శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిర్వాసితుల కోసం పోరాటాలు చేయడానికి బిజెపి పార్టీ ముందుంటుందని రాష్ట్ర నాయకులు ధారా సింగ్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో తగరం ఉగ్ర నరసింహ, కృష్ణారెడ్డి, హరికాంత్, కాంతయ్య, వెంకటస్వామి, శేఖర్, తదితరులకు ఎల్లేని సుధాకర్ రావు, ధారాసింగ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, గోపి నాయుడు, డి ఎన్ రాము, రాజు, నాగ మద్దిలేటి, నవీన్ పాల్గొన్నారు.